సీఎంపీఎఫ్ కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపించాలి 8లో..

విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు చర్యలు : కలెక్టర్ 8లో..



బోర్డు మార్చి ఆసుపత్రి తెరవాలని..

- మరొక డాక్టర్ పేరిట రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు
- నకిలీ సీఎంఆర్ఎఫ్ బిల్లులతో ప్రభుత్వ ఖజానాకు కన్నం
- రిజిస్ట్రేషన్ రద్దు చేసి ఆసుపత్రిని మూసేసిన అధికారులు
- కొనసాగుతున్న సీఐడీ అధికారుల విచారణ

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

నకిలీ బిల్లులు సృష్టించి అక్రమంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి డబ్బులు కాజేసిన వ్యవహారంలో సీఐడీ అధికారులు కేసు నమోదు చేసి ఆసుపత్రి మూసివేశారు. అయినా గుట్టు చప్పుడు కాకుండా వైద్యం చేస్తుండడంతో మరొక డాక్టర్ పేరిట రిజి స్ట్రేషన్ కోసం వైద్య ఆరోగ్య శాఖాధికారులకు దరఖాస్తు చేశారు. పెద్దపల్లి పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా ఒక మహిళా డాక్టర్ శ్రీసాయి నర్సింగ్ హోంను నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నకిలీ మెడికల్ బిల్లులు సృష్టించి రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును పలు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు కాజేశారనే ఆరోపణలు వచ్చాయి. ఎనిమిది మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ నిధులను కొల్లగొట్టిన విషయమై సీఐడీ అధికారులతో విచారణ జరిపించారు.

అందులో భాగంగా పెద్దపల్లిలోగల శ్రీసాయి నర్సింగ్‌హోం ఆసుపత్రి నిర్వాహకులు సైతం నకిలీ మెడికల్ రిపోర్టులు, ల్యాబ్ రిపోర్టులు, క్యాష్ బిల్లులు సృష్టించి సీఎంఆర్ఎఫ్ నుంచి నిధుల ను పొందారని సీఐడీ అధికారుల విచారణలో తేలింది. ఎక్కువగా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందని జబ్బులు పలువురు మహిళలకు వచ్చి, తమ ఆసుపత్రికి వస్తే వైద్యం చేసినట్లుగా బిల్లులు సృష్టించారని సమాచారం. ఎక్కువగా మహిళలకు వైద్యం చేసినట్లుగా బిల్లులు సృష్టించారని గుర్తించారు. నకిలీ బిల్లుతో ఎన్ని డబ్బులను కాజేశారనే విషయమై సీఐడీ అధికారులు ఇంకా క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతున్నారు.

గుట్టుచప్పుడు కాకుండా వైద్యం..

ప్రాథమిక విచారణలో అక్రమాలు జరిగినట్లు గుర్తించిన సీఐడీ అధికారులు ఆ ఆసుపత్రిపై 20 రోజుల క్రితం క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ విషయమై సీఐడీ అధికారులు జిల్లా అధికార యంత్రాంగానికి సమాచారం అందించారు. ఆ వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆ ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి ఆసుపత్రిని మూసివేయించారు. ఈ ఆసుపత్రిని నిర్వహించే డాక్టర్ దుర్గారాణి ఎక్కువగా హైద రాబాద్‌లోనే ఉంటారని, కన్సల్టెంట్ డాక్టర్లు వైద్యం చేస్తారని, అప్పుడప్పు డు డాక్టర్ దుర్గారాణి వచ్చి పోతారని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తుంటారు. అప్పుడప్పుడు నాన్ క్వాలిఫైడ్ డాక్టర్లచే కూడా వైద్యం చేయిస్తున్నారని సమాచారం.

అధికారులు ఆసుపత్రిని మూసివేసినప్పటికీ, గుట్టుచప్పుడుగా వైద్యం చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆసుపత్రి గేటు తెరిచే ఉండగా, ప్రధాన ద్వారం మూసి వేసి ఉంటున్నది. సైడ్‌కు గల ద్వారాల గుండా పేషంట్లను రప్పించుకుని గుట్టుగా వైద్యం చేస్తున్నట్లుగా తెలుస్తున్నది.

నకిలీ బిల్లుల బాగోతానికి కారకులెవరు, ఆ బిల్లులపై, డిశ్చార్జి సమ్మరి రిపోర్టు పై ఎవరి సంతకాలు ఉన్నాయి, దీని వెనుక ఎంత మంది ఉన్నారు, తదితర అంశా లపై సీఐడీ అధికారులు లోతుగా విచారణ జరుపుతుండగానే ఆసుపత్రి యాజమాన్యం కొత్త ఎత్తుగడలకు తెరలేపింది. ఆసుపత్రి బోర్డును చెరిపి వేశారు. ఆసుపత్రి పేరును మార్చి మరొక డాక్టర్ పేరిట రిజిస్ట్రేషన్ కోసం వారం రోజుల క్రితం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారికి దరఖాస్తు చేసినట్లు సమాచారం. ఆసుపత్రి పరిసరాలు, పరిశుభ్రత, ఏవీ బాగా లేకపోవడంతో పాటు నిబంధనల ప్రకారం సరైన వసతులు ఇక్కడ కానరావు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారుల పర్యవేక్షణ ఏమాత్రం ఉండదు. ప్రభుత్వ ఖజానాకు కన్నం వేసి సీఎం రిలీఫ్ ఫండ్‌ను కొట్టేసిన ఆసుపత్రి యాజమాన్యం మరొక డాక్టర్ పేరిట రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసి అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు తీసుక వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఆ ఆసుపత్రి నిర్వహణకు అనుమతులు ఇవ్వవద్దని ప్రజలు కోరు తున్నారు. ఈ విషయమై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా శ్రీసాయి నర్సింగ్‌హోంను మూసి వేశామని, కొత్తగా మరొక డాక్టర్ పేరిట రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, పరిశీలిస్తున్నామని తెలిపారు.



పెద్దపల్లి పట్టణంలో బోర్డు చెరిపి వేసి మూసివేసిన ఓ ఆసుపత్రి

సమాజ సేవలో యువత ముందుండాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

పెద్దపల్లి కల్చరల్, సెప్టెంబరు 12 : యువత సమాజసేవలో ముందు ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఫార్మసీ కళాశాలలో భారత్ దేఖో అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన యూత్ ఫెలోషిప్ లర్నింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ యువత సమాజసేవలో భాగస్వామ్యం కావాలని, వారు నివసిస్తున్న గ్రామాలలోని బడి ఈడు పిల్లలకు ప్రతి వారం ఒకరోజు లేదా రెండు రోజులు కొంత సమయం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం వివిధ రకాల అభ్యాసన కృత్యాలు నిర్వహించి చిన్నపిల్లల అభ్యాసన లేని సామర్థ్యాన్ని తొలగిస్తూ వారితో మమేకమై విద్య పట్ల, పాఠశాల పట్ల సానుకూల దృక్పథం ఏర్పడే విధంగా యువత కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. భారతదేఖో అనే స్వచ్ఛంద సంస్థ చేపట్టిన లర్నింగ్ ఫెలోషిప్ కార్యక్రమం క్రింద 60 మంది డిగ్రీ చదివే విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా వాలంటరీ తీసుకుని ఎన్నుకున్న గ్రామాలలో పాఠశాలలోని విద్యార్థులకు వివిధ రకాల అభ్యసన సామర్థ్యాలు చేయించడానికి సిద్ధంగా ఉన్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన భారత్ దేఖో స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో స్వచ్ఛంద సంస్థ సభ్యులు అసరా అబిజిత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలతో ఉపాధ్యాయుల అసభ్య ప్రవర్తన

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 12: మండలంలోని తారుపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరికి గురువారం గ్రామస్థులు, బాలికల కుటుంబ సభ్యులు దేహశుద్ధి చేశారు. కొన్ని రోజులుగా ఇద్దరు ఉపాధ్యాయులు తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న తీరుపై బాలికలు అదే పాఠశాలలోని మహిళా టీచర్లకు కూడా మొరపెట్టుకున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అయినా ఉపాధ్యాయుల తీరు మారకపోవడంతో బాలికలు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో వారు పాఠశాలకు వచ్చి దేహశుద్ధి చేశారు. మరో ఉపాధ్యాయుడు గైరాజరయ్యాడు. ఈ విషయమై ఇద్దరు ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించిన ఏసీపీ



గోదావరి తీరంలో పరిశీలన జరుపుతున్న ఏసీపీ రమేష్

అంతర్గాం, సెప్టెంబరు 12: మండల పరిధిలోని గోలివాడ శివారు గోదావరి తీర ప్రాంతంలోగల గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని గురువారం గోదావరిఖని ఏసీపీ రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ గోదావరి పరిసర ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈనెల 16న సోమవారం నరవాత్రులు పూర్తిచేసుకున్న గణేష్‌లను నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్థానిక పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో లైట్లు, ర్యాంపులు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ వెంకటస్వామి, ఎంపీడీఓ అలీం, ఏఎస్ఐ సత్యనారాయణ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

పెద్దపల్లి కల్చరల్, సెప్టెంబరు 12 : జిల్లాలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకావాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 16న వినాయక నిమజ్జనం జరుగుతుందని, పెద్దపల్లి పట్టణంలో ఎల్లమ్మ చెరువు, గోదావరిఖని బ్రిడ్జి, మంథని, సుల్తానాబాద్ ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు వచ్చే నేపథ్యంలో ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సూచించారు. ఆర్డీవో హనుమా నాయక్, ఏసీపీలు, రమేష్, కృష్ణ, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ సర్వే నాణ్యతతో నిర్వహించాలి : కలెక్టర్

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 12: జిల్లాలో జరుగుతున్న ఎన్‌సీడీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం కలెక్టర్ సమీకృత కలెక్టరేట్‌లో నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ సర్వే, టీహబ్ నిర్వహణపై అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఎన్‌సీడీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని, ప్రజల బీపీ, షుగర్ లెవెల్స్ సరిగ్గా పరీక్షించి నమోదు చేయాలని తెలిపారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఎన్‌సీడీ సర్వే పరిధిలో లక్ష్యాలను నిర్దేశించి దానికి అనుగుణంగా ఇంటింటి సర్వే జరుగుతుందా లేదా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఎన్‌సీడీ సర్వే నాణ్యతను ఆకస్మికంగా వైద్యాధికారులు తనిఖీ చేయాలని, ర్యాండం క్వాలిటీ చెకప్ చేపట్టాలని సూచించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నిర్వహించే వైద్య పరీక్షలకు ఫలితాలు త్వరితగతిన వచ్చే విధంగా చూడాలని తెలిపారు. టీ హబ్ దగ్గర అందించే శాంపిల్స్‌కు గంటన్నర వ్యవధిలో ఫలితం అందజేయాలని, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్‌సెంటర్ల నుంచి వచ్చే శాంపిల్స్ కూడా అదేరోజు ఫలితం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం అధికారి రాజమౌళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి ఏడు నెలల చిన్నారి మృతి

- ఆసుపత్రి, డాక్టర్‌పై దాడి.. రోడ్డుపై పరుగులు తీసిన డాక్టర్ - ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

- పోలీసులకు ఇరు వర్గాల ఫిర్యాదులు - ఇరువర్గాలపై కేసు నమోదు చేశామని సీపీ వెల్లడి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబరు 12: వైద్యం వికటించి ఏడు నెలల చిన్నారి మృతిచెందడంతో ఆసుపత్రికి చేరిన కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. డాక్టర్‌పై దాడికి యత్నించడంతో ఆయన బయటకు వచ్చి రోడ్డుపై పరుగులు దీశాడు. దీంతో ఆసుపత్రి పరిసరాల్లో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఈక్రమంలో డాక్టర్‌కు గాయాలయ్యాయి. ఘటనపై ఇరువర్గాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని చింతలవాడకు చెందిన ఖదీర్, రేష్మ దంపతుల ఏడు నెలల పాప నబీయా అనారోగ్యానికి గురికావడంతో పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ అనే పిల్లల ఆస్పత్రికి మూడు రోజుల క్రితం తీసుకువచ్చారు. డాక్టర్ కొక్కుల రాజేష్ చూసి వైద్యం అందించి మందులు రాశారు. గురువారం పాపకు ఇంజక్షన్ ఇప్పించేందుకు వెళ్లడంతో ఇంజక్షన్ ఇచ్చారు. అది కాస్త డోస్ పెరగడంతో పాప అపస్మారక స్థితిలోకి వెళ్లింది. చిన్నారిని వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించాలని చిన్నారి తండ్రి ఖదీర్ చెప్పాడు. కరీంనగర్ డాక్టర్‌తో మాట్లాడాను.. చిన్నారి హైడోస్ ఇవ్వడం వల్ల ఇలా జరిగిందని కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి వెంటనే ఆస్పత్రి వెనుకాల నుంచి అంబులెన్సులో కరీంనగర్ తరలించారు. అక్కడ చికిత్స చేస్తుండగా పాప మృతిచెందింది. పాపను అడ్మిట్ చేసిన తర్వాత చిన్నారి తండ్రి, వారి బంధువు బట్టలు తీసుకవెళదామని పెద్దపల్లికి చేరుకున్నారు. ఇక్కడికి రాగానే చిన్నారి మృతిచెందినట్లు సమాచారం వచ్చింది. దీంతో కోపోద్రిక్తులైన కుటుంబ సభ్యులు, స్థానికులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఆసుపత్రిలో ఉన్న అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. అక్కడే ఉన్న డాక్టర్ నిలదీస్తూ దాడి చేశారు. ఈ క్రమంలో అక్కడ ఆయనకు గాయాలు కావడంతో డాక్టర్ బయటవచ్చి పారిపోతుండగా అతడిని వెంబడించారు. అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీస్ డాక్టర్‌ను ఆపి మరోచోటికి పంపించారు. ఆందోళనకారులను నివారించారు. తమకు న్యాయం కావాలంటూ ఆస్పత్రి ఎదుట బంధువులు భైఠాయించారు.

సూమారు నాలుగు గంటల పాటు ఉద్రిక్త వాతవరణం నెలకొంది. పోలీసులు, స్థానికు లు నచ్చజెప్పే ప్రయత్రం చేశారు. డాక్టర్ నాదే బాధ్యత అని రాత పూర్వకంగా ఇచ్చాడని, డాక్టర్ రావాలని నినాదాలు చేశారు. నిర్లక్ష్యం వహించిన డాక్టర్ ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమిషనరేట్ నుంచి బెటాలియన్‌తో పాటు సీపీ శ్రీనివాస్, డీసీపీ చేతన ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీన్‌కుమార్ ఘటన స్థలానికి చేరుకొని వివాదాన్ని సద్దుమనిపించారు. బాధితులు సైతం డాక్టర్ నిర్లక్ష్యం వల్లనే పాప మృతి చెందిందని, అతడిపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు, స్థానికులు, ఇన్‌సెట్‌లో మృతిచెందిన చిన్నారి

● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఐఎంఏ

పాసి పాప మరణానికి కారణమంటూ సంబంధిత డాక్టర్ కొక్కుల రాజేష్‌పై దాడి చేశారని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఐఎంఏ ఆధ్వర్యంలో అధ్యక్షుడు డాక్టర్ రమాకాంత్, డాక్టర్లు కలిసి కలెక్టర్ కోయ హర్షకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునే వరకు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి వైద్యసేవలను నిలిపివేస్తామన్నారు. అక్కడినుంచి పెద్దపల్లి ఏసీపీ కార్యాలయానికి వెళ్లి డాక్టర్‌పై కత్తితో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడి తీవ్రంగా గాయపరిచారని వారిపై చర్యలు తీసుకోవాలని సీపీకి ఫిర్యాదు చేశారు. కాగా, ఈ ఘటన గురించి సీపీ విలేకరులతో మాట్లాడుతూ సంఘటన వివరాలు తెలిపి ఇరువర్గాలపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

వైద్యుడిపై దాడి సంఘటన విచారకరం : ఐఎంఏ

● నేడు చలో పెద్దపల్లి

కుషాయిగూడ, సెప్టెంబరు 12 (ఆంధ్ర జ్యోతి) : పెద్దపల్లి పట్టణంలో విధి నిర్వహణలో ఉన్న వైద్యుడిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరచిన సంఘటన విచారకరమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.కాళీ ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.విజరావులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం వారు ఓ ప్రకటన విడుదల చేస్తూ పిల్లల వైద్యుడిగా కొనసాగుతున్న డాక్టర్ కొక్కుల రాజేష్‌పై గురువారం సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో ఓ రోగి బంధువులు దాడి చేసి కత్తిపోట్లకు గురైన ఆయన పరిస్థితి విషమంగా ఉందని వారు వివరించారు. దీనిని నిరసిస్తూ శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు ఐఎంఏ ప్రతినిధులు, ఇతర వైద్యులతో కలిసి 'ఛలో పెద్దపల్లి' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వెల్లడించారు. డాక్టర్ రాజేష్‌కు మద్దతుగా ఐక్యంగా పోరాడాలని, దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్ష పడేంత వరకు తమ నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వైద్యులు అధిక సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

- మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు

సుల్తానాబాద్, సెప్టెంబర్ 12 : గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో సోమవారం జరగబోయే గణేష్ నిమజ్జనంకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్, నిషాద్ రఫీక్, పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మి మల్లయ్య, అనుమల అరుణ బాబురావు, రెవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, మేనేజర్ అలిమొద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం

- జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

సుల్తానాబాద్, సెప్టెంబర్ 12 : గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవడం ప్రారంభించామని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య తెలిపారు. గురువారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామాన్ని డిపిఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్ లిస్టుల ముసాయిదా తయారీ, ముద్రణ ఈ రోజు పూర్తికావాలని, ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జిల్లాలోని ఆయా గ్రామపంచాయతీలలో ప్రదర్శించాలని అధికారులకు, పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓతో పాటు ఎంపీడీవో దివ్య దర్శన్‌రావు, పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య, జొన్నకోటి వెంకటేష్ పాల్గొన్నారు.

రేపు జిల్లాలో ఉప ముఖ్యమంత్రి, మంత్రి పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్దపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈనెల 14వ తేదీన జిల్లాలోని ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల్లో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి ఉదయం 9:15 గంటలకు హెలిక్యాప్టర్‌లో బయలుదేరి 10:20 గంటలకు ధర్మారం మండలం నంది మేడారం పంప్‌హౌస్ హెలిప్యాడ్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుంచి కటికెనపల్లికి చేరుకుని 33/11కేవీఏ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. 11:30 గంటలకు ధర్మారం మార్కెట్ కమిటీకి చేరుకుని బహిరంగసభలో మాట్లాడనున్నారు. నందిమేడారంలో భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2:15 గంటలకు జూలపల్లి మండలం కాచాపూర్‌కు చేరుకుని 132కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నారు. 3 గంటలకు పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌కు చేరుకుని అక్కడ ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయ భవనంతో పాటు 33/11కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నారు. 3:15 గంటలకు పెద్దపల్లికి చేరుకుని మార్కెట్ యార్డులో పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లిలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే పెద్దపల్లి పట్టణంలో అమృత్.2 పథకం ద్వారా తాగునీటి పనులకు, ఆర్‌డీఓ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

శ్రీపాద ఎల్లంపల్లికి కొనసాగుతున్న వరద

పెద్దపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి గురువారం సాయంత్రం వరకు 25,018 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. దీంతో వరద నీటిని అంచనా వేస్తూ 6 గేట్ల ద్వారా 16,866 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలిపెడుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 20.036 టీఎంసీల నీళ్లు వస్తున్నాయి.

రామగుండం ఎన్టీపీసీకి ఎనర్జీ ఎఫీషియెన్సీ 2024 అవార్డు

జ్యోతినగర్, సెప్టెంబరు 12 : రామగుండం ఎన్టీపీసీకి ప్రతిష్ఠాత్మకమైన ఎనర్జీ ఎఫీషియెన్సీ 2024 జాతీయ స్థాయి అవార్డు లభించింది. కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) ఇంధన సామర్థ్య నిర్వహణలో సమర్థవంతంగా పని చేసిన రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టుకు ఈ అవార్డును ప్రకటించింది. ఈ మేరకు గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో సీఐఐ ఆధ్వర్యంలో జరిగిన పవర్ ప్లాంట్ సమిట్ కార్యక్రమంలో ఎన్టీపీసీ జీఎం(ఆపరేషన్స్) కె.సి.సింఘరాయ్, ఏజీఎం మనోజ్‌కుమార్ ఝా, డీజీఎం కిశోర్, సీనియర్ మేనేజర్ వంశికృష్ణలు అవార్డును అందుకున్నారు. దేశవ్యాప్తంగా 204 పరిశ్రమలు, కంపెనీలు ఈ పోటీలో పాల్గొన్నాయి. కాగా, మరోసారి ఎనర్జీ ఎఫీషియెన్సీ అవార్డు సాధించడంలో కృషి చేసిన అధికారులను రామగుండం ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్ పాండు అభినందించారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణను గడువులోగా పూర్తిచేయాలి

జ్యోతినగర్, సెప్టెంబరు 12: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఎస్ఆర్ 2025)ను నిర్దీత గడువులోగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం ఎన్టీపీసీ ఈడీసీ మిలీనియం హాలులో రామగుండం నియోజకవర్గం బీఎల్‌వో, బీఎల్ సూపర్‌వైజర్లకు నిర్వహించిన అ వగాహనా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఇంటింటి(హెచ్2హెచ్) సర్వేను 100 శాతం పూర్తి చేయాలని, 17 ఏప్రిల్ 2024 నుంచి నేటివరకు ఫారం 6,7,8లను ఆన్‌లైన్‌లో నమోదు చేయని 0పీఎస్‌లను రేపటిలోగా నమోదు చేయాలని ఆదేశించారు. అన్ని అంశాలను పూర్తి చేసి ఈనెల 14నాడు రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలు అందజేయాలని లదను కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో రామగుండం, పాలకుర్తి, అంతర్గాం తహసీల్దార్లు కుమారస్వామి, జ్యోతి, రమేష్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

డ్రగ్స్ వాడడం వల్ల కలిగే నష్టాలపై ప్రచారం చేయాలి

- అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 12: జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ సమీకృత కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి.క్రిష్ణ, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో గంజాయి చాక్లెట్లపై పోలీసుల నజర్

- బేకరీలు, షాపుల్లో తనిఖీలు

కోల్‌సిటీ, సెప్టెంబరు 12: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో స్కూల్ పిల్లలకు గంజాయి అలవాటు చేసేందుకు గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నారనే సమాచారంతో గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం పాఠశాలలు, కళాశాలల సమీపంలోని బేకరీలు, సూపర్ మార్కెట్లు, కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. చాక్లెట్ల బ్రాండ్లు, కంపెనీలపై ఆరా తీశారు. గోదావరిఖనిలో గంజాయి రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఇంద్రసేనా రెడ్డి పేర్కొన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై తమకు సమాచారం ఇవ్వాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వన్‌టౌన్ ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

లారీ ఢీకొని రైతు మృతి

- మరొకరికి గాయాలు


చిన్నలింబన్న(ఫైల్)

మల్లాపూర్, సెప్టెంబరు 12: మండలంలోని మొగిలిపేట గ్రామ శివారు లో లారీ ఢీకొట్టడంతో రాణవేని చిన్నలింబన(60) అను రైతు గురువారం మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందని రాణవేని చిన్నలింబ న్నతో పాటు గ్రామానికి చెందిన మల్యాల గంగులు మొగిలిపేట గ్రామ శివారులోని ఉన్న మొక్కజొన్న తోటకు వెళ్లారు. చేనులో పనులు ముగించుకుని చిన్నలింబన్న ద్విచక్ర వాహనంపై ఇద్దరు ఓబులాపూర్‌కు బయల్దేరారు. ఖానాపూర్ నుంచి మెట్‌పల్లికి వెళ్తున్న లారీని డ్రైవర్ సయ్యద్ ముస్తాక్ అజాగ్రత్తగా మొగిలిపేట శివారులో చిన్నలింబన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో చిన్నలింబన్న తలకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. గాయాల పాలైన గంగును చికిత్స కోసం మెట్‌పల్లికి తరలించారు. మృతుడి భార్య రాజగంగు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వృద్ధుడి ఆత్మహత్య

వీణవంక, సెప్టెంబరు 12: మండలంలోని రామక్క ష్ఫాపూర్ గ్రామానికి చెందిన బొబ్బల మోహన్‌రెడ్డి (82) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరా ల ప్రకారం.. మోహన్‌రెడ్డి భార్య ప్రమీల తొమ్మిది నెలల క్రితం మృతి చెందగా అప్పటి నుంచి ఒంటరి తనం భరించలేక జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహ త్య చేసుకున్నాడు. మృతుడి కూమారుడు బొబ్బల అశోక్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

రూ.7,800 పలికిన పత్తి ధర

జమ్మికుంట, సెప్టెంబరు 12: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 7,800 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు తొమ్మిది మంది రైతులు 117క్వింటాళ్లు విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 7,800 రూపాయలు చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

ఖరారయ్యేనా..?

● నేడు మూడో సారి తలనీలాల టెండర్లు

● దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాట్లు

మల్యాల, సెప్టెంబరు 12: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం పరిధి లో తలానీలా పోగు చేసుకునేందుకు గాను అధికారులు మరో సారి తలానీ లాల టెండర్లు శుక్రవారం నిర్వహించనున్నారు. ఇందుకు గాను హైదరాబా ద్‌లోని దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో ఈ-టెండర్, సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం జరుగనుంది. ఇప్పటికే రెండు సార్లు టెండర్లు నిర్వహిం చగా తగిన వేలం రాకపోవడంతో వేలం వాయిదా వేసిన అధికారులు మూడో సారి శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ ఆగస్టు నుంచి వచ్చే ఏడాది జూలై నెలాఖరు కాలపరిమితికి గాను మొదటి సారి టెండర్ ఫిబ్రవరి 7న నిర్వహించిన వేలంలో రూ.కోటి 62లక్షల 1,116 హెచ్చు పాట రాగ ఈ సారి అక్కడి నుంచే వేలం ప్రారంభించనున్నారు.

కాగా కొండగట్టులో నిర్వహించిన తలానీలాల టెండర్లు ప్రతీ సారీ కొలిక్కి రాకపోవడంతో అధికారులు కమిషనర్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. కాగా మూడో సారి అయిన ఖరారు అయ్యేనా అని ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం నిర్వహించే టెండరులో పాల్గొనడానికి 10 షెడ్యూల్స్ వచ్చినట్లు తెలిసింది

నరసింహుడి సన్నిధిలో సినీ నటుడు రాజీవ్ కనకాల


రాజీవ్ కనకాలకు స్వామి చిత్రపటం బహూకరిస్తున్న ఆలయ ఈవో

ధర్మపురి, ఆగస్టు 12: ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని సి నీ నటుడు రాజీవ్ కనకాల గురువారం ఉదయం సందర్శించారు. వేద పం డితులు, అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆ యన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపం డితుల మంత్రోచ్చారణల మధ్య ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, అర్చకులు ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆయనకు స్వామి శేష వస్త్రం, చిత్రపటం బహూకరించి సత్కరిం చారు. అనుబంధ ఆలయాలను కూడ సందర్శించారు. ఆయన వెంట ఆల య సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీని వాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, నంబి నరసింహమూర్తి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

● అంజన్నను దర్శించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే

మల్యాల, సెప్టెంబరు 12: కొండగట్టు ఆంజనేయస్వామిని గురువారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పర్య వేక్షకులు హరిహర నాథ్ శేషవస్త్రాలతో సత్కరించారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ తదితరులు ఉన్నారు.

● సినీనటుడి పూజలు

సినీ నటుడు రాజీవ్ కనకాల ఆంజనేయ స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. స్వామి వారి విశిష్టతను ఆలయ అర్చకులు వివరించారు. పర్యవేక్షకులు హరిహరనాథ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ ఆయన వెంట ఉన్నారు. రాజీవ్ కనకాలతో పలువురు సెల్ఫీలు దిగారు.

ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల నిరసన

గణేశ్‌నగర్, సెప్టెంబరు12: రాష్ట్ర విద్యుత్తు ఎస్సీ మరియు ఎస్టీ ఉద్యోగుల ఐకాస పిలుపు మేరకు జిల్లా విద్యుత్ భవన్ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనందం, డివిజనల్ ఇంజనీర్ వరంగల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఆనంద్, బండారి చంద్రయ్య మరియు ప్రాంతీయ కార్యదర్శి శ్రీ వీ కిరణ్ కుమార్ కరీంనగర్, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం శ్రీ సుల్తాన్ రవి, ఏఏవో రాందాస్, గణేష్ జేఏవో కరీంనగర్ టౌన్ మరియు రూరల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆరేపల్లి శామయ్య, మల్లేపల్లి అంజయ్య , జాడి తిరుపతి, రత్నం పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్

భగత్‌నగర్, సెప్టెంబరు 12: కొత్తపల్లి మండలంలోని చింతకుంట, కొత్తపల్లి పట్టణంలో నిర్వహించే నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్‌లు అన్నారు. గురువారం చింతకుంటలోని ఎస్సారెస్పీ కాలువ, కొత్తపల్లి చెరువులను పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జనానికి ఆటంకం లేకుండా చెరువులో తుంగను తీయించాలన్నారు. చుట్టు పక్కల ప్రజలకు ఇబ్బందులకు లేకుండా బారికేడ్లను ఏర్పాటు చేయడానికి భూమిని చదువును చేయాలన్నారు. చెరువు పరిసరాల్లో డస్ట్ చల్లించడం, లైటింగ్ ఏర్పాట్లు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ రాజేశ్, మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, మున్సిపల్ కమిషనర్ రమేష్, ట్రాన్స్‌కో ఎస్ఈ గంగాధర్, ఇరిగేషన్ ఈఈ నాగభూషణం, ఆర్అండ్‌బీ, కార్పొరేషన్, రెవెన్యూ, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా పేరుతో విలేకరినంటూ బెదిరింపులు

» బాధితుడి ఫిర్యాదు.. నిందితుడి అరెస్టు

పటాన్‌చెరు, సెప్టెంబరు 12: తాను పత్రికా విలేకరినంటూ డబ్బుల కోసం బిల్డర్‌పై బెదిరింపులకు పాల్పడుతున్న ఒకరిని పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. హైదరాబాద్ నగర శివారులోని సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ సీబీఆర్ కాలనీలో బిల్డర్ జన్వాడ రవి ఓ భవనాన్ని నిర్మిస్తున్నారు. అయితే, రామచంద్రాపురం సాయి నగర్‌కు చెందిన దగుడు రాము(42).. తనకు హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఆర్డీవో, తహసీల్దార్ తెలుసునని, పాతబస్తీకి చెందిన పహిల్వాన్లతో తనకు పరిచయాలున్నాయని, నిర్మిస్తున్న భవనంపై కథనాలు రాసి కూల్చివేయిస్తానని బిల్డర్‌ను బెదిరించాడు. తనకు రూ.5 లక్షల ఇవ్వాలని లేదంటే తన పత్రికలో భవనం ఫొటో వేసి వార్తలు ప్రచురిస్తానని హెచ్చరించాడు. దీంతో బిల్డర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నిందితుడు రామును అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలో కొందరు పత్రికలు, యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధుల పేరుతో డబ్బుల కోసం కొందరు బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి హెచ్చరించారు.

ఇక్కడ ఉండొద్దు ఖాళీ చెయ్యండి

» సున్నం చెరువు నిర్వాసితులకు హైడ్రా ఆదేశం

» ప్రత్యామ్నాయం చూపాలని బాధితుల వేడుకోలు

రాయదుర్గం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్, మాదాపూర్ సున్నం చెరువులో ఆక్రమణలను నాలుగు రోజుల క్రితం కూల్చేసిన హైడ్రా అధికారులు ఆ ప్రాంతాన్ని గురువారం మరోసారి పరిశీలించారు. ఆ స్థలంలో గుడిసెలు వేసుకున్న వారిని వెంటనే ఖాళీ చేసి వెళ్లిపోవాలని, గుడిసెలను కూడా తొలగించాలని ఆదేశించారు. ఆ స్థలంలో నివాసముండకూడదని స్పష్టం చేశారు. అయితే, చిన్నపిల్లలతో ఉన్న తాము ఇప్పటికిప్పుడు ఎక్కడికి వెళ్లాలని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమకు ప్రత్యామ్నాయం చూపాలని వేడుకున్నారు.

సున్నం చెరువు పరిధిపై రీసర్వే చెయ్యండి

ఎస్ఐఈటీ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వినతి

పంజాగుట్ట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కష్టపడి సంపాదించిన పైసా పైసా కూడబెట్టి భూమిని కొనుగోలు చేసి అన్ని అనుమతులతో తాము నిర్మించుకున్న ఇళ్లను ఎఫ్‌టీఎల్ పేరుతో కూల్చివేయడం అన్యాయమని ఎస్ఐఈటీ(స్మాల్ ఇండస్ట్రీస్ ఎక్స్ టెన్షన్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్లాట్ల యజమానులు వాపోయారు. సున్నం చెరువు పరిధిపై రీ సర్వే చేయించి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆ సొసైటీ అధ్యక్షుడు బీఎస్ఎస్ఎన్ రాజు, ఇతర సభ్యులు మాట్లాడారు. శేరిలింగంపల్లి మండలం గుట్టల బేగంపేటలోని సర్వే నెంబర్ 12, 12ఏ,13లోని 24 ఎకరాల ప్రైవేట్ భూమిని 1990లో కొనుగోలు చేయగా, 1992లో హెచ్ఎండీఏ అనుమతులతో సొసైటీ సభ్యులకు కేటాయించామని తెలిపారు. ఆయా స్థలాలకు యూఎల్‌సీ, ఎల్ఆర్ఎస్, ఆస్తి పన్ను చెల్లించామని చెప్పారు. అన్ని అనుమతులు పొందడంతో కొందరు ఆ స్థలంలో ఇళ్లు నిర్మించుకున్నారని, కొందరు తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారని వివరించారు. సున్నం చెరువు పరిధిపై రీ సర్వే చేయించి ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ణయించాలని, ఒక వేళ భూమి అంతా ప్రభుత్వం తీసుకుంటే తమకు ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు.

మూడ్రోజులుగా నిలిచిన 'మీ-సేవ'!

» సర్వర్‌లో సాంకేతిక సమస్య.. రెండ్రోజులు పట్టే అవకాశం

బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా మీ-సేవా కేంద్రాల్లో గత మూడ్రోజులుగా పౌర సేవలు నిలిచిపోయాయి. రాష్ట్ర స్థాయిలో వివిధ విభాగాలు, శాఖల సర్వర్లలో మార్పులు చేర్పులు చేస్తున్న నేపథ్యంలో ప్రధాన సర్వర్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ పరిస్థితి ఎదురైంది. మూడ్రోజులుగా సేవలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన సర్వర్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో సేవలు నిలిచాయని, మరో రెండ్రోజుల్లో పునరుద్ధరించే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు.

బిల్లులు రాలేదని బడికి తాళం వేసిన కాంట్రాక్టర్

కామారెడ్డి రూరల్, సెప్టెంబరు 12: పాఠశాలలో చేసిన భవన నిర్మాణ పనులకు బిల్లులు రాలేదని ఓ కాంట్రాక్టర్ బడికి తాళం వేశాడు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లాలో జరిగింది. కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కాంట్రాక్టర్ నిఖిల్ భవన నిర్మాణ పనులను ఏడాదిన్నర క్రితం చేపట్టారు. అప్పటి నుంచి బిల్లులు రాకపోవడంతో ఆవేదనకు గురై గురువారం బెంచీలు బయటవేసి, తరగతి గదులకు తాళం వేశాడు. దీంతో విద్యార్థులు బయట ఉన్న చెట్ల కింద కూర్చోవాల్సి వచ్చింది. కాంట్రాక్టర్ తీరుపైన ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పాఠశాల విద్యాకమిటీ సభ్యులు, గ్రామస్థులు కాంట్రాక్టర్‌కు సర్ది చెప్పడంతో తాళాలు తీశాడు.

ఇన్‌స్టా రీల్‌తో చిన్నారులకు పెద్ద సాయం

తల్లిని కోల్పోయిన పిల్లలకు రూ.21లక్షలు ఇచ్చిన దాతలు

నర్సింహులపేట(మహబూబాబాద్ జిల్లా), సెప్టెంబరు 12 : సోషల్ మీడియాను సక్రమంగా వాడుకుంటే అద్భుతాలు జరుగుతాయి, ఎన్నో సమస్యలు ఇట్టే పరిష్కారమవుతాయి అనేందుకు ఉదాహరణగా నిలిచే ఘటన మహబూబాబాద్ జిల్లాలో జరిగింది. తల్లిని కోల్పోయిన అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులకు మానవత్వం కలిగిన ఎన్నో హృదయాలు అండగా నిలిచాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్‌ను చూసి స్పందించిన దాతలంతా కలిసి ఆ చిన్నారులకు ఏకంగా రూ.21 లక్షలు ఆర్థిక సాయం చేసి ఔరా అనిపించారు. వివరాలిలా ఉన్నాయి.. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం బొజ్జన్నపేటకు చెందిన బేతమల్ల నరేష్, ఉమ దంపతులకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. నరేష్ తాపి మేస్త్రీగా పని చేస్తుంటాడు. ఈ దంపతులకు ఓ కుమార్తె(3), ఓ కుమారుడు(నెలన్నర) ఉన్నారు. అయితే, కొడుకును ప్రసవించిన ఎనిమిది రోజులకు, జూలై 28న ఉమ బ్రెయిన్ స్ట్రోక్ గురై మరణించింది. నిరుపేద అయిన తండ్రి, లోకం తెలియని ఆ పిల్లల పరిస్థితిని తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా కురవికి చెందిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గంగరబోయిన రఘు చలించిపోయారు. నరేష్ ఇంటికి వెళ్లి వారి పరిస్థితిని వివరించేలా ఓ వీడియో చేసి ఆ పిల్లలకు సాయం చేయాలని కోరుతూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. రఘు పిలుపునకు స్పందించి ముందుకొచ్చిన దాతలు ఆర్థిక సాయం పంపారు. దాతల పంపిన మొత్తం రూ.21 లక్షలు అవ్వగా.. ఆ సొమ్మును చిన్నారుల పేరిట మహబూబాబాద్ ఎస్‌బీఐలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఇందుకు సంబంధించిన పత్రాలను నరేష్‌కు గురువారం అందజేశారు. ఆ చిన్నారులకు ఇంత సాయం అందడానికి కారణమైన గంగరబోయిన రఘును పలువురు అభినందించారు.

ట్రాఫిక్ ఉల్లంఘనలకు.. లైసెన్స్ రద్దు!


» ప్రమాదాల పెరుగుదల నేపథ్యంలో కఠిన చర్యలకు రవాణా శాఖ కసరత్తు..

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై మరింత కఠినంగా వ్యవహరించాలని రవాణా శాఖ నిర్ణయించింది. మోటార్ వాహన చట్టం ప్రకారం చర్యలకు రంగం సిద్ధం చేస్తోంది. ఇక నుంచి రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, అతి వేగం, రేసింగ్‌లు తదితర ఉల్లంఘనల విషయంలో కూడా సీరియస్‌గా వ్యవహరించనున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలకు మాత్రమే ప్రస్తుతం కోర్టు ఆదేశాలు, పోలీసుల సిఫారసు మేరకు 3 నుంచి 6 నెలల పాటు లైసెన్స్‌లను సస్పెన్షన్‌లో పెడుతున్నారు. మిగతా ఉల్లంఘనలకు సంబంధించి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం లేదు. ఈ నేపథ్యంలో చిన్న చిన్న ఉల్లంఘనలకు సంబంధించి కూడా ఇకపై లైసెన్స్‌లు సస్పెన్షన్‌లో పెట్టనున్నట్టు రవాణా శాఖ వర్గాలు తెలిపాయి. మెజార్టీ రోడ్డు ప్రమాదాలకు వాహనదారులు నిబంధనలు పాటించకపోవడం కారణమని గుర్తించిన నేపథ్యంలో నిబంధనల కచ్చిత అమలుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. కాగా, గత రెండున్నరేళ్లలో వివిధ ఉల్లంఘనలకు సంబంధించి 26 వేలకుపైగా డ్రైవింగ్ లైసెన్స్‌లను రవాణా శాఖ సస్పెండ్ చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలో 2022-23లో అత్యధికంగా 16 వేలకు పైగా లైసెన్స్‌లు సస్పెండ్ చేశారు. 2023-24లో 7 వేలకు పైగా.. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 2,200 లైసెన్స్‌లు సస్పెన్షన్‌లో పెట్టారు.

రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా కార్యాచరణ

» ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ ఖర్గేతో మహేష్‌కుమార్ గౌడ్ భేటీ

» ఉప ఎన్నికలు రాకపోవచ్చన్న టీపీసీసీ కొత్త అధ్యక్షుడు



ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహేష్‌కుమార్ గౌడ్, కుటుంబ సభ్యులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా తన కార్యాచరణ ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన తన కుటుంబసభ్యులతో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను రాజాజీమార్గ్‌లోని నివాసంలో కలుసుకున్నారు. అనంతరం మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఖర్గే ఆశీర్వాదం కోసం వచ్చినట్లు తెలిపారు. అన్ని వర్గాలను కలుపుకుని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఖర్గే సూచించినట్లు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మారిన ప్రతిసారి కొత్త కమిటీలు ఏర్పడతాయని, కొత్త కమిటీల విషయంలో ఏఐసీసీ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కమిటీల ఏర్పాటులో వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. పార్టీ ఫిరాయించిన అంశంలో హైకోర్టు నిర్ణయాన్ని గౌరవిస్తూనే.. న్యాయప్రత్యామ్నాయాలు చూస్తామని తెలిపారు. తమ పార్టీ విధానాలు, పాలన చూసి కొందరు నేతలు వస్తే చేర్చుకున్నట్లు మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. ప్రతిపక్ష పాత్ర నిర్వహించే స్థితిలో బీఆర్ఎస్ నేతలు లేరని, లోక్‌సభ ఎన్నికలలో ప్రజలు వారికి సున్నా స్థానాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంలో ఉప ఎన్నికలు వస్తాయని తాను భావించడంలేదని, ఒక వేళ వచ్చినా ఆ స్థానాలు తమ ఖాతాలోనే పడతాయని మహేష్‌కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అరికెపూడి గాంధీ సాంకేతికంగా బీఆర్ఎస్ సభ్యుడని, నిబంధనల మేరకే పీఏసీ ఛైర్మన్ అయ్యారని అన్నారు. మరోవైపు ఎయిమ్స్ ఆస్పత్రిలో సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతిక కాయానికి మహేష్‌కుమార్ గౌడ్ నివాళులు అర్పించారు.

విద్యుత్తు కొనుగోళ్లపై నిషేధం!

పవర్‌గ్రిడ్‌కు రూ.261 కోట్లు చెల్లించలేదని టీజీఎస్పీడీసీఎల్‌పై గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా చర్యలు

» ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు కొనుగోలులో గత ప్రభుత్వ నిర్వాకంతోనే..

» హైకోర్టును ఆశ్రయించిన ఎస్పీడీసీఎల్

» పవర్‌గ్రిడ్ ఉత్తర్వులపై స్టే విధించిన కోర్టు



హైదరాబాద్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్తు సంస్థ (టీజీఎస్పీడీసీఎల్)కు గత ప్రభుత్వ నిర్వాకంతో షాక్ తగిలింది. ముందుచూపు లేకుండా తీసుకున్న నిర్ణయం డిస్కమ్‌కు శాపంలా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్తును తీసుకుంటామని కారిడార్ బుక్ చేసుకున్న తర్వాత, అవసరం లేదని పేర్కొన్న కేసులో రూ.261.31 కోట్లను ఎస్పీడీసీఎల్ చెల్లించడం లేదంటూ పవర్ గ్రిడ్ జాతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎన్ఎల్‌డీసీ)కు ఫిర్యాదు చేసింది. స్పందించిన ఎన్ఎల్‌డీసీ బహిరంగ విపణిలో ఎస్పీడీసీఎల్ విద్యుత్తు క్రయవిక్రయాలపై గురువారం ఉదయం నిషేధం విధించింది. గత ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్‌లోని మార్వా ప్లాంట్ నుంచి 1000 మెగావాట్లు, అదనంగా మరో 1000 మెగావాట్ల కోసం పవర్‌గ్రిడ్‌తో ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. విద్యుత్తు చెల్లింపుల వివాదంతో మార్వా ప్లాంట్ నుంచి 1000 మెగావాట్ల కరెంట్ ఆగిపోగా.. అదనంగా తీసుకుంటామని చెప్పిన 1000మెగావాట్లపై బీఆర్ఎస్ సర్కారు వెనక్కి తగ్గింది. అయితే, తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తితో లైన్లు వేసినప్పటికీ వినియోగించుకోకుండా వదిలేసినందున చార్జీల కింద రూ.261.31కోట్లు చెల్లించాలంటూ మార్చి 12న పవర్ గ్రిడ్ తెలంగాణ పవర్ కో-ఆర్డినేషన్ కమిటీకి బిల్లును పంపింది. దీనిపై కేంద్ర విద్యుత్తు నియంత్రణ మండలి (సీఈఆర్సీ)లో టీజీఎస్పీడీసీఎల్ పిటిషన్ వేసింది. ఈ కేసులో వాదనలు జరగాల్సి ఉండగా.. 'గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా'కు పవర్ గ్రిడ్ ఫిర్యాదు చేసింది. దీంతో బహిరంగ విపణిలో కరెంట్ కొనుగోళ్లకు అవకాశం లేకుండా కట్టడి చేస్తూ బుధవారం ప్రాప్తి (పేమెంట్ రాటిఫికేషన్ ఇన్ పవర్ ప్రొక్యూర్‌మెంట్ ఫర్ బ్రింగింగ్ ట్రాన్స్‌పరెన్సీ ఇన్ ఇన్‌వాయిసింగ్ ఆఫ్ జనరేటర్స్) పోర్టల్ నోటిఫికేషన్ ఇచ్చింది. దీని ఆధారంగా గురువారం ఉదయం నుంచి కరెంట్ కొనుగోళ్లు నిలుపుదల చేసింది. విషయం తెలిసిన వెంటనే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వెంటనే హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేయాలని ఆదేశించారు. సీఎం సూచనలతో అధికారులు కోర్టును ఆశ్రయించారు.

స్టే విధించిన హైకోర్టు

చార్జీల కేసు సీఈఆర్సీలో పెండింగ్‌లో ఉండగా కఠిన చర్యలు చేపట్టడం అక్రమమని, రాష్ట్ర ప్రజలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని పేర్కొంటూ టీజీఎస్పీడీసీఎల్ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. డిస్కం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. కమిషన్ వద్ద కేసు పెండింగ్‌లో ఉండగానే ప్రతివాదులు లేట్ పేమెంట్ సర్‌చార్జి నిబంధనల కింద పిటిషనర్‌ను డీఫాల్టర్ జాబితాలో పెట్టడం అక్రమమని తెలిపారు. పిటిషనర్ విద్యుత్తు కొనుగోళ్లలో పాల్గొనేలా అనుమతించాలని కోరారు. పవర్‌గ్రిడ్, కేంద్రం తరఫున అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ గాడి ప్రవీణ్ వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్‌కు నోటీసు ఇచ్చి ఆరు నెలలైనా స్పందించకపోవడం వల్లే చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇదే తరహా వివాదంలో 25శాతం చార్జీలు చెల్లిస్తే విద్యుత్తు కొనుగోళ్లకు అనుమతించాలని ఢిల్లీ హైకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చిందని తెలిపారు. పిటిషనర్ కూడా రూ.261 కోట్లలో 25 శాతం చెల్లిస్తే పవర్ ట్రేడింగ్‌కు అనుమతిస్తామని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం 'ఇది రాష్ట్రంలోని కోట్లాది మందికి విద్యుత్తు సరఫరాకు సంబంధించిన అంశం. సరఫరా నిలిచిపోతే ఇబ్బందులొస్తాయి. ఇతర వనరులు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో తెలంగాణ సొంతంగా విద్యుదుత్పత్తి చేసుకోగలుగుతోంది. రాష్ట్రానికి కారిడార్ అవసరం లేకపోయి ఉండొచ్చు'అని పేర్కొంది. చార్జీల వివాదం సెంట్రల్‌కమిషన్ వద్ద పెండింగ్‌లో ఉండగా విద్యుత్తు కొనుగోళ్లు చేయకుండా పిటిషనర్‌ను అడ్డుకోవడం సరికాదని పేర్కొంది. ప్రాప్తి పోర్టల్ ద్వారా జారీచేసిన ఉత్తర్వులపై స్టే విధిస్తున్నట్లు ప్రకటించింది. పిటిషనర్‌ను విద్యుత్తు క్రయవిక్రయాల్లో పాల్గొనేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు ఆదేశాలు కొనసాగుతాయని పేర్కొంటూ విచారణను అక్టోబరు 17కు వాయిదా వేసింది. ఈ విషయాన్ని వెంటనే ప్రతివాదులకు తెలియజేయాలని ప్రవీణ్‌కుమార్‌ను ఆదేశించింది. ఈ అంశంపై వివరణ ఇవ్వాలంటూ గ్రిడ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, సెంట్రల్ ట్రాన్స్‌మిషన్ యుటిలిటీ ఆఫ్ ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్, కేంద్ర విద్యుత్తు శాఖకు నోటీసులు జారీచేసింది.

బతకడానికి వచ్చినోళ్ల ఓట్లతోనే బీఆర్ఎస్‌కు సీట్లు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. గురువారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో తెలుగు మీడియాతో రేవంత్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బీఆర్ఎస్‌లో చిల్లరగాళ్లు, బ్రోకర్లు చేరినందుకే కేసీఆర్ దగ్గరికి వెళ్లేందుకు తనకు మనసు రావడం లేదని అరికెపూడి గాంధీ అంటున్నారని తెలిపారు. "ధర్నాలు చేయొద్దు. ఎక్కడి నుంచి వచ్చారు?" అని గతంలో కేసీఆర్ ఆంధ్రవారిని ఉద్దేశించి అన్న మాటలనే ఇప్పుడు కౌశిక్ రెడ్డి అంటున్నారని ధ్వజమెత్తారు. గాంధీకి పీఏసీ పదవి ఇవ్వడంలో తప్పేమీ లేదని.. గతంలో కూడా ఇతరులను పీఏసీలో నియమించిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్‌కు తాము ఓనర్లమయినందున ఆ స్థానంలో తామే ఉండాలని హరీశ్ భావిస్తున్నారని ఆరోపించారు. 2018-23 మధ్య కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉంటే.. అక్బరుద్దీన్ ఒవైసీని పీఏసీ ఛైర్మన్‌గా ఎలా నియమించారని రేవంత్ ప్రశ్నించారు. 2014లో టీడీపీలో 15 మంది ఎమ్మెల్యేలున్నా బీఏసీకి ఎర్రబెల్లిని రానిచ్చారని, తనను అనుమతించలేదని.. ఎర్రబెల్లి పార్టీ మారినప్పుడు టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా తనను నియమించాలంటూ చంద్రబాబు లేఖ ఇచ్చినా నాటి సభాపతి పట్టించుకోలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై స్పీకర్ నాలుగు వారాలలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును తాను అధ్యయనం చేయలేదని చెప్పారు. ప్రభుత్వాన్ని పడగొడతామని బెదిరింపులు చేసినందుకే ఇటువంటి సమస్యలు వస్తున్నాయని.. అలా పడగొట్టే అవకాశం లేకపోతే తమకొచ్చే ప్రమాదం ఏమీ ఉండదని అన్నారు. ఏ పార్టీ వాళ్లు ఆ పార్టీలోనే ఉండాలని అంటే తనకొచ్చిన ఇబ్బందేమీ లేదని, కేసీఆర్ లక్కీ నెంబర్ అయిన 66మంది ఎమ్మెల్యేల బలం కాంగ్రెస్‌కు ఉందని చమత్కరించారు. బీఏసీలో అన్ని పార్టీలకూ తాము అవకాశం ఇచ్చామని, కాంగ్రెస్‌కు తరఫున నలుగురు ఉంటే బీఆర్ఎస్ నుంచి ఆరుగురిని, సీపీఐ, బీజేపీ, ఎంఐఎం నుంచి ఒక్కొక్కరిని చేర్చుకున్నామని చెప్పారు. కౌన్సిల్‌లో తమకు మెజారిటీ లేనందువల్ల బీఆర్ఎస్ నుంచి ముగ్గురిని తీసుకున్నామని, ఆ పార్టీకి తామేమీ లోటు చేయలేదన్నారు.



ఏపీ సీఎం చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు

చంద్రబాబును అభినందించిన ఉత్తమ్

వెలగపూడి సచివాలయంలో బాబుతో భేటీ

అమరావతి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సీఎం చంద్రబాబు నాయుడును తెలంగాణ జల వనరుల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి అభినందించారు. తన మిత్రుడి ఇంట జరిగిన ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు గురువారం విజయవాడకు వచ్చిన ఉత్తమ్‌కుమార్ రెడ్డి దంపతులు వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. బాబుకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు స్వీకరించడం పట్ల సంతోషంగా ఉందని ముఖ్యమంత్రితో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఇరువురి మధ్య స్నేహపూర్వక పరస్పర అభినందనలు మినహా.. రాష్ట్రాల అంశాలు ప్రస్తావనకు రాలేదని ఉత్తమ్‌కుమార్ రెడ్డి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

మంత్రివర్గ విస్తరణపై వచ్చే వారమే చర్చలు?

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు వచ్చే వారమే జరిగే అవకాశాలున్నాయి. రేవంత్ వచ్చే సోమవారం (16న) మరోసారి ఢిల్లీకి రానున్న సంగతి తెలిసిందే. అయితే.. పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో గురువారం ఆయన నివాసంలో భేటీ అయిన రేవంత్ రెడ్డి దీనిపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు సమాచారం. అంతకుముందు మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన సమయంలో మంత్రివర్గ విస్తరణపై సీఎంను ప్రశ్నించగా.. పీసీసీ అధ్యక్షుడే దానికి సమాధానం చెబుతారని ఆయన పేర్కొన్నారు. మంత్రివర్గాన్ని విస్తరించాలని పార్టీ అధ్యక్షుడిగా ఆయన నిర్ణయిస్తే.. ఎవరెవరిని తీసుకోవాలో తాను నిర్ణయిస్తానని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్ అనంతరం రేవంత్ హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు.

'స్థానికత'పై సుప్రీం కోర్టుకు సర్కారు

» త్వరగా విచారించాలన్న విజ్ఞప్తికి ధర్మాసనం ఓకే

» హైకోర్టు తీర్పుతో రాష్ట్రంలో ఆగిన వైద్య విద్య ప్రవేశాలు

» సర్కారుకు అనుకూలంగా తీర్పు వస్తే వేగంగా అడ్మిషన్లు

» లేదంటే మళ్లీ మార్గదర్శకాలు ఇవ్వాల్సిందే



న్యూఢిల్లీ/హైదరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): వైద్య విద్య ప్రవేశాల్లో స్థానికత వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. వైద్య విద్యలో అడ్మిషన్లు పొందడానికి తొమ్మిది, పది తరగతులతోపాటు ఇంటర్మీడియట్ విద్యను తెలంగాణలో పూర్తి చేసిన వారికే స్థానిక రిజర్వేషన్ వర్తింపజేస్తామంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 33పై పలువురు హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు సైతం అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో వరుసగా నాలుగేళ్లు చదువుకోలేదన్న కారణంతో శాశ్వత నివాసులకు ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ నిరాకరించకూడదని సదరు ఆదేశాల్లో పేర్కొంది. దీన్ని సవాల్ చేస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం గురువారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను వెంటనే విచారణకు స్వీకరించాలని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనాన్ని తెలంగాణ తరఫు న్యాయవాదులు కోరగా.. ధర్మాసనం అంగీకరించింది.

అయితే, వైద్య విద్య ప్రవేశాలపై సందిగ్ధం నెలకొన్న వేళ.. సుప్రీం కోర్టు ఏం తీర్పు వెలువరిస్తుందన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఒక వేళ హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే ఇస్తే... వెంటనే ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఒక వేళ హైకోర్టు తీర్పును సమర్థిస్తే మాత్రం కౌన్సెలింగ్ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని వైద్య శాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. గతంలో సుప్రీం కోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అక్టోబరు 1 నుంచే వైద్య విద్య తరగతులు ప్రారంభం కావాలి. అక్టోబరు 30లోగా వైద్య విద్య ప్రవేశాల ప్రక్రియ పూర్తి చేయాలి. ఆ తర్వాత ఎలాంటి ప్రవేశాలు చేపట్టకూడదు. అందుకు మరో 47 రోజులే గడువు ఉండగా.. రాష్ట్రంలో ఇప్పటిదాకా ప్రవేశాల ప్రక్రియే ప్రారంభం కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇదే విషయమై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో వైద్య విద్య ప్రవేశాలపై సమీక్ష నిర్వహించారు. కౌన్సెలింగ్ పూర్తి కావడానికి ఎన్ని రోజుల సమయం పడుతుందంటూ ఆరా తీశారు. ఒక వేళ సుప్రీంకోర్టులో అనుకూల తీర్పు రాకుంటే తక్షణమే స్థానికతపై మార్గదర్శకాలు రూపొందించాల్సి ఉంటుందని, ఆ ప్రకారం రిసిడెన్స్ సర్టిఫికెట్ల జారీకి సమయం పడుతుందని అధికారులు మంత్రికి వివరించారు.

4 రౌండ్లు... ఒక్కో దానికి 10 రోజులు

ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సుల్లో ప్రవేశాల కౌన్సెలింగ్‌ను నాలుగు విడతల్లో నిర్వహిస్తారు. కన్వీనర్, యాజమాన్య, ఎన్ఆర్ఐ కోటా సీట్ల భర్తీ తర్వాత, విద్యార్థులు చేరకుండా మిగిలిపోయిన సీట్లకు చివరిగా స్ట్రే వేకెన్సీ రౌండ్ ద్వారా భర్తీ చేస్తారు. ఒక్కో రౌండ్‌కు కనీసం పది రోజుల సమయం పడుతుంది. ఈ ఏడాది ఎంబీబీఎస్‌లో కన్వీనర్ కోటా సీట్ల కోసం 17,654 మంది, యాజమాన్య, ఎన్ఆర్ఐ కేటగిరీల కింద మరో 6,468 మంది దరఖాస్తు చేసుకున్నారు. వెరసి మొత్తం 24,122 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అడ్మిషన్ల ప్రక్రియ అంతా అక్టోబరు 30లోగానే పూర్తి చేయాలి. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఆలోగా ప్రక్రియ పూర్తి చేయకుంటే మిగిలిపోయిన సీట్లను అలా వదిలేయాల్సిందే. ఈ నేపథ్యంలో అటు వైద్యశాఖలోనూ, ఇటు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లోనూ తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. వాస్తవానికి గత నెల 3వ తేదీ నుంచే దేశ వ్యాప్తంగా ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. ఆలిండియా కోటా సీట్లకు ఆగస్టు రెండో వారంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇప్పటికే దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తయింది. సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పువచ్చినా...సమయం సరిపోకపోవచ్చన్న అభిప్రాయాలున్నాయి.ఈ నేపథ్యంలో ఒక వేళ రాష్ట్రంలో సీటు రాని విద్యార్థులు.. పొరుగు రాష్ట్రాల్లోని కాలేజీల్లో చేరే అవకాశం కోల్పోనున్నారు.

కేంద్ర సెస్సులు, సర్‌చార్జీలను నిరోధించాలి

లేదంటే వాటిలోనూ రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి.. పన్నుల వాటాను 41 నుంచి 50 శాతానికి పెంచాలి

» బీజేపీయేతర రాష్ట్రాల మంత్రుల భేటీలో డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న సెస్‌లు, సర్‌చార్జీల వల్ల రాష్ట్రాల పన్నుల వాటా నిధుల్లో కోత పడుతోందని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సెస్‌లు, సర్‌చార్జీలను నిరోధించాలని లేదంటే వాటిలోనూ రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలోని ఐదు బీజేపీయేతర రాష్ట్రాలైన తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు, పంజాబ్ ఆర్థిక మంత్రుల సమావేశం గురువారం కేరళలోని తిరువనంతపురంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న భట్టివిక్రమార్క.. పన్నుల వాటా విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తప్పుపట్టారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు ఇచ్చే నిధులను 14వ ఆర్థిక సంఘం 32 నుంచి 42 శాతానికి పెంచిందని, 15వ ఆర్థిక సంఘం దాన్ని 41 శాతానికి కుదించిందని తెలిపారు. ఈ 41 శాతం నిధులు కూడా రాష్ట్రాలకు రావడం లేదని, కేవలం 31 శాతం నిధులు మాత్రమే అందుతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సెస్‌లు, సర్‌చార్జీలను వసూలు చేస్తుండడంతో పన్నుల వాటా తగ్గుతుందని అన్నారు. వీటిని కూడా రాష్ట్రాలకు పంచాలని అడుగుతుంటే కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలు కేంద్ర జీడీపీకి 30 శాతం భాగస్వామ్యాన్ని అందిస్తున్నాయని, దేశ జనాభాలో 19.6 శాతం జనాభా ఈ రాష్ట్రాల్లోనే ఉందని తెలిపారు. కానీ, ఈ రాష్ట్రాలకు పన్నుల్లో వాటా నిధులు 21.07 శాతం నుంచి 15.80 శాతానికి తగ్గిపోయాయని చెప్పారు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) కింద రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పరిహారాన్ని సకాలంలో ఇవ్వడం లేదని, పర్యవసానంగా రాష్ట్రాలు ఆర్థిక ప్రణాళికను రూపొందించుకోవడంలో ఇబ్బంది పడాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్)లో కఠినమైన నిబంధనలున్నాయని, వాటికి రాష్ట్రాలు మ్యాచింగ్ గ్రాంట్‌ను విడుదల చేయాల్సి వస్తుండడంతో ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. ఇలా సీఎస్ఎస్‌ల కోసం రాష్ట్ర సొంత వనరులను మళ్లించాల్సి వస్తుండడంతో ఇతర ముఖ్యమైన రాష్ట్ర పథకాలకు నిధుల కొరత ఏర్పడుతుందన్నారు. రాష్ట్రాలకు నికరంగా వచ్చే పన్నుల వాటా నిధులను తగ్గిస్తూ.. మరోవైపు రాష్ట్రాలకు సరిగా ఉపయోగపడని సీఎస్ఎస్‌లకు కేంద్ర ప్రభుత్వం నిధులను పెంచుతోందని ఆరోపించారు. ఇప్పటికే దేశ ద్రవ్య లోటు జీడీపీలో 5.6 శాతానికి పెరిగిందన్నారు. ద్రవ్య బాధ్యతను పాటిస్తున్న రాష్ట్రాలకు ఒక నీతి, ద్రవ్యలోటు పెరుగుతున్నా యథేచ్ఛగా రుణాలు తీసుకునే కేంద్రానికి మరో నీతా అని ప్రశ్నించారు.

ఇవీ రాష్ట్ర డిమాండ్లు..

- కేంద్ర ప్రభుత్వ సెస్సులు, సర్‌చార్జీలను నిరోధించాలి.
- కేంద్ర పన్నుల్లో వాటాను 41 నుంచి 50 శాతానికి పెంచాలి.
- ద్రవ్య బాధ్యత పాటించే రాష్ట్రాలు ఎక్కువ రుణాలు తీసుకునేలా స్వయంప్రతిపత్తిని కల్పించాలి.
- డీలిమిటేషన్ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభ సీట్లు పెరిగేలా చూడాలి.
- కేంద్రప్రాయోజిత పథకాలను రాష్ట్రాలు తమ అవసరాలకు తగ్గట్టు వినియోగించుకునే అవకాశమివ్వాలి.

గెస్ట్ లెక్చరర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మంథని, సెప్టెంబరు 12: మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులు బోధించడానికి గెస్టు లెక్చరర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా గురువారం తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి కళాశాలలో మ్యాథ్స్, ఫిజిక్స్, బోటనీ, జువాలజీ బోధించడానికి అర్హులైన గెస్టు లెక్చరర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈనెల 16న దరఖాస్తులను కళాశాలలో అందజేయాలన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

సుల్తానాబాద్, సెప్టెంబరు 12 : తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 34వ సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఆల్ఫోర్స్ విద్యార్థి నాంపల్లి సిద్ధార్థ ఎంపికయ్యాడని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ఎంపికైన విద్యార్థి సిద్ధార్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

మద్దుల నారాయణ సేవలు మరువలేనివి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 12 : పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల మాజీ సర్పంచ్ మద్దుల నారాయణ సీపీఐ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. గురువారం మాజీ సర్పంచ్ మద్దెల నారాయణ అనారోగ్యంతో మృతిచెందగా అతని పార్థీవదేహంపై ఎర్రజండాను కప్పి దహన సంస్కార కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. వారి వెంట సీపీఐ పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు అరెపల్లి మానస్‌కుమార్, తాళ్లపల్లి లక్ష్మణ్, కల్లెపల్లి నవీన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

డీజే యజమానుల ముందస్తు బైండోవర్

ముత్తారం, సెప్టెంబరు 12: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిషేధిత డిజె సౌండ్ సిస్టంలను వాడకూడదని ముందస్తుగా డీజే యజమానులను బైండోవర్ చేయడం జరిగిందని ముత్తారం ఎస్సై నరేష్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు.

రామగిరి : డిజే సౌండ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చంద్రకుమార్ హెచ్చరించారు. గురువారం పలువురి నిర్వహకులకు కౌన్సిలింగ్ నిర్వహించి డిజే సౌండ్స్ వినియోగించిన పలువురిని తహసీల్దార్ రాంచందర్ రావు ఎదుట బైండోవర్ చేశారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

అంతర్గాం, సెప్టెంబరు 12: రామగుండం పట్టణంలోని 1వ డివిజన్ ఏరియాలోని ఆబాది రామగుండంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రామగుండం గురుకుల కళాశాల లెక్చరర్ రజితవిజయ్‌లు గురువారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాంపెల్లి శ్రీనివాస్, వెంకటలక్ష్మి, లక్ష్మణ్, సర్వరూప, తులసి, కవిత, తులకోటి రాఘవేందర్ పాల్గొన్నారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మార్కండేయకాలనీ, సెప్టెంబరు 12: పెద్దపల్లిలో పిల్లల డాక్టర్ రాజేశ్‌పై దాడి మూర్ఖపు చర్యని విశ్వహిందూ పరిషత్ ఖండిస్తుందని కరీంనగర్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్‌పై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే రాష్ట్ర విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాలతో జిల్లా వ్యాప్తంగా నిరసనలు బంధు పిలుపులకు వెనుకాడేది లేదన్నారు.

జేఎన్టీయూలో గణనాథుడి నిమజ్జనోత్సవం

రామగిరి, సెప్టెంబరు 12: మండలంలోని జేఎన్టీయూ (మంథని) ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం గణనాథుడి నిమజ్జనోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి, అధికారులు సతీష్, రవికుమార్, రమణ సుమన్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటల సందర్శన

రామగిరి, సెప్టెంబరు 12: మండలంలోని అయిల్‌పామ్ తోటలను గురువారం హర్టికల్చర్ అధికారి జ్యోతి సందర్శించారు. మొదటి, రెండవ, మూడవ సంవత్సరాల వయసులో చేయవలసిన సస్యరక్షణ చర్యల పై రైతులకు అవగాహన కల్పించారు. ఎరువులు, నీటి యాజమన్యాం పద్ధతులను వివరించారు.

కళ్యాణ్‌నగర్ : గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గురువారం నిర్వహించి సదరమ్ క్యాంపునకు స్పందన లభించింది. స్లాట్ బుక్ చేసుకున్న 48మంది దివ్యాంగులు శిబిరంలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ హిమబిందు, ఆర్థో ప్రొఫెసర్ రాజు ఆధ్వర్యంలో క్యాంపును నిర్వహించారు.

ఖని ఆర్టీసీ డిపోలో ఉచిత వైద్య పరీక్షలు

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 12: గోదావరిఖని ఆర్‌టీసీ డిపోలో గురువారం గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌లో భాగంగా ఆర్‌టీసీ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. డిపో మేనేజర్ నాగభూషణం, నోడల్ ఆఫీసర్ సంధ్యారాణి, శంకరమ్మ పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

పెద్దపల్లి కల్చరల్/పెద్దపల్లి టౌన్, సెప్టెంబరు 12 : జిల్లా కేంద్రంలోని ఆర్‌ఆర్ గార్డున్‌లో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మహిళలకు వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జెండర్ స్పె షలిస్ట్ చంద్రు, స్వప్న, ఫైనాన్స్ లిటరసీ సేరు సంధ్యారాణిలు మాట్లాడారు. సదస్సులో వార్డు కౌన్సిలర్ గాదె మాధవి, ఆర్‌పి శార ద, రేణుక పాల్గొన్నారు.

బోయినిపేటలో పునుగుపిల్లి సంచారం

- భయాందోళనకు గురైన స్థానికులు



బోనులో చిక్కిన పునుగుపిల్లి

మంథని, సెప్టెంబరు 12: మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేటలో పునుగుపిల్లి సంచరించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. బుధవారం రాత్రి మూగ ప్రకాష్ అనే యువకుడు పెంచుకుంటున్న కోళ్లను తినడానికి బోనులోకి వెళ్లి చిక్కుకుపోయింది. నల్లరంగులో వింత ఆకారంతో విచిత్రమైన కూతలు కూస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఎఫ్‌బీవో ప్రదీప్ అక్కడికి చేరుకొని పునుగుపల్లిగా గుర్తించారు. దాన్ని తీసుకెళ్లి ఎక్లాస్‌పూర్ శివారులోని అటవీప్రాంతంలో వదిలిపెట్టారు.



అడవిలోకి పరుగులు తీస్తున్న పునుగుపిల్లి

విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు చర్యలు

- మొక్కల సంరక్షణకు కార్యాచరణ - కలెక్టర్ శ్రీహర్ష



విద్యార్థితో చదివిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

ఓదెల, సెప్టెంబరు 12 : మండలంలోని మూడు గ్రామాల్లో గురువారం పర్యటించిన కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో బడిపంతులుగా మారాడు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో పాఠాలు చదివించి, బోధించిన కలెక్టర్ విద్యార్థుల సామర్థ్యతను మెరుగుపరచాలని పలువురు అధికారులకు సూచించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని గ్రామాల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించిన సందర్భంగా కనగర్తి జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల, వెటర్నరీ ఆసుపత్రి, పల్లె దవఖానలను సందర్శించి, పని విధానాలపై పరిశీలించారు.అలాగే విద్యార్థులకు పాఠ్యాంశాల సామర్థ్యతపై పరీక్షించారు. అలాగే పలు తరగతి విద్యార్థులు పాఠాలను చదివించి, బోధించి విద్యాభ్యాసనలో విద్యార్థులను మెరుగుపరిచేందుకు తగిన సూచనలు చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం కల్పించిన మౌలిక వసతులను వినియోగించుకుంటూ, విద్యాప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్యాబ్‌లో అదనపు ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి, తహసీల్దార్ యాకయ్య, ఎంఈవో రాజయ్య, ఎంపీవో షబ్బీర్ పీఆర్ ఏఈ జగదీష్, ఏపీఎంతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను పెంచండి

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 12: సింగరేణి రిటైర్డ్ కార్మికులు చాలీచాలని పెన్షన్లతో ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల ముందు ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చాలని ఎన్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ చమటనురక్తంగా మార్చి సింగరేణి కంపెనీకి లాభాలు తీసుకువస్తే ఇప్పటికీ చాలా మందికి రూ.300 నుంచి రూ.1000వరకే పెన్షన్ వస్తుందని, కుటుంబ పోషణకు రిటైర్డ్ కార్మికులు కూలీ పనులకు వెళ్లాల్సి వస్తుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసంగా పెన్షన్‌ను రూ.18వేలు చేయాలని డిమాండ్ చేశారు. 20వేల మందికిపైగా సింగరేణి కార్మికులు మారు పేర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి సింగరేణి ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు కూడా అందడం లేదన్నారు. మినిమమ్ వేజ్‌బోర్డు చైర్మన్‌గా ఉన్న జనక్ ప్రసాద్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించేందుకు కృషి చేయాలని ఆయన బహిరంగ లేఖ రాశారు. నాగరాజు, శివకుమార్, గోలివాడ సరిత, మహేష్, నాగార్జున, విజయలక్ష్మి, రాజేశ్వరి, రమ, లక్ష్మి, మణిదీప్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



కాచాపూర్ గ్రామశివారులో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి, సెప్టెంబర్ 12. మండలంలోని కాచాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్నా 132కేవి విద్యుత్‌సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ఈనెల 14న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రానున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. ఈసందర్భంగా గురువారం సంబంధిత అధికారులతో కలిసి కాచాపూర్ గ్రామంలో శంకుస్థాపన చేయనున్న విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిసరాలను ఎమ్మెల్యే విజయరమణారావు పరిశీలించారు. ఉపముఖ్యమంత్రి పర్యటనపై అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్‌శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

రేపు ధర్మారం మండలంలో డిప్యూటీ సీఎం పర్యటన

ధర్మారం,సెప్టెంబర్12: ధర్మారం మండలంలో రేపు శనివారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పర్యటించనున్నారు. మండలంలోని కటికెనపల్లి, నందిమేడారం 33/11 కెవి సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. తదనంతరం ధర్మారం మార్కెట్ యార్డు ఆవరణలో ధర్మారం, ధర్మపురి, గొల్లపల్లి మార్కెట్ పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఆయనతో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరుకానున్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించిన వారిపై కేసు

రామగిరి, సెప్టెంబరు 12: రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించిన ఇనుముల సత్యనారయణ, అతని అనుచరుడు రావికంటి సతీష్‌లపై కల్వచర్ల గ్రామానికి చెందిన సైండ్ల తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రకుమార్ ఒక ప్రకటనలో పేర్కోన్నారు. పోలీసుల కథనం ప్రకారం కల్వచర్ల శివారులోని కొందురు విక్రయించిన ప్లాట్ రిజిస్ట్రేషన్ నిమిత్తం ప్రయత్నిస్తుంటే గత జూన్, జూలై నెలలో కల్వచర్లలోని ప్లాట్స్ వద్దకు ఇనుముల సతీష్, తన గన్మెన్‌తో వచ్చి వాళ్ళని బెదిరించినాడని, అనంతరం గత ఆగస్టు మాసంలో 20 తెదిన మంథని సబ్ రిజిస్ట్రార్ వద్దకు వెళ్ళి రూ. 20 లక్షల రూపాయలు ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ చేసుకుంటే చంపుతానని బెదిరింపు జరిగిందని ఫిర్యాదులో పేర్కోన్నట్లు ఎస్ఐ తెలిపారు. డబ్బు కావాలని బెదిరింపులకు గురిచేస్తుండడంతో సైండ్ల తిరుపతి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు ఇరువురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గణపతి మండపాల్లో కుంకుమార్చనలు

కోల్‌సిటీటౌన్, సెప్టెంబర్ 12: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం గోదావరిఖనిలోని గణపతి మండపాల్లో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. స్థానిక రాజ్యలక్ష్మి కాలనీలో గణపతికి పూజలు నిర్వహించి కుంకుమార్చనలు చేశారు.

గోదావరిఖని : ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో నెలకొల్పిన గణేష్ మండపంలో గురువారం అధికారులు, క్లరికల్ స్టాఫ్, ఆఫీస్ సిబ్బంది 108 రకాల నైవేద్యాలను స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. జీఎం సేఫ్టీ కేహెచ్ఎం గుప్తా, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఫైనాన్స్ అధికారి ధనలక్ష్మిభాయ్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, పర్చేజ్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓదెల : మండలంలోని బాయమ్మపల్లి గణనాథుని మండపం సామూహిక కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. ఓదెలలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

పెద్దపల్లి కల్చరల్ : పెద్దపల్లి పట్టణంలోని చత్రపతి యువసేన ఆధ్వర్యంలో నెలకొల్పిన 54 అడుగుల వినాయకుడికి గరికపాటి నరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చత్రపతి యువసేన అధ్యక్షులు శివంగారి సతీష్, శివంగారి రాజేష్, రాధాస్వామి పాల్గొన్నారు.

కమాన్‌పూర్ : మండలంలోని జూలపల్లిలో పద్మశాలి కమ్యూనిటి హాల్‌లోని వినాయక మండపంలో గురువారం కుంకుమ పూజ జరిగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

జ్యోతినగర్, సెప్టెంబరు 12 : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి పట్ల జ్యోతినగర్ ఏరియా సీపీఎం, దాని అనుబంధ సంఘాల నాయకులు గురువారం ఘనంగా నివాళులర్పించారు. మేడిపల్లి సెంటరులో జరిగిన కార్యక్రమంలో సీతారం ఏచూరి చిత్రపటానికి పార్టీ ఏరియా ప్రధాన కార్యదర్శి ఎం.రామాచారి, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో నాయకులు బిక్షపతి, రామాచారి, దండ రాఘవ రెడ్డి, రాజ్‌కుమార్, సాంబయ్య, వెన్న, సంపత్, రవి, భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మరణం తీరని లోటు..

కోల్‌సిటీటౌన్, సెప్టెంబరు 12: సీపీఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దళిత అణగారిన వర్గాలకు తీరని లోటని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ఒకప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి..

జూలపల్లి, సెప్టెంబరు 12 : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు తగినవిదంగా కృషిచేయాలని జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు అన్నారు. మండలంలోని వడుకాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో ఆయన ముచ్చటించి వారికి అందుతున్నా విద్యాప్రమానాలపై వారిని అడిగితెలుసుకున్నారు. అనంతరం వీణ అనే ఉపాద్యాయురాలును ఘనంగా సనించారు. ప్రదానోపాద్యయులు దూస రమేష్, ఉపాద్యాయులు పాల్గోన్నారు.

మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ మృతి

సుల్తానాబాద్, సెప్టెంబరు 12 : సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ అన్నాడి మహిపాల్ రెడ్డి గురువారం గుండెపోటుతో మరణించాడు. సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డి గతంలో ఆయనతో పాటు, ఆయన భార్య ఎంపీటీసీగా పోటీ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా నియమితులయ్యారు. ఆయన మృతిపై పలువురు నాయకులు సంతాపాన్ని ప్రకటించారు.

నియామకం

కోల్‌సిటీటౌన్, సెప్టెంబరు 12: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన ఎర్రం అనిత నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికృష్ణ, కన్న రమేష్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు శంకర్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు అనిత కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి

- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

ధర్మారం, సెప్టెంబరు 12: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ధర్మారంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా త్వరలో ప్రజాందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు ముమ్మరంగా సభ్యత్వ నమోదును చేయించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఇంటా వివరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గుజ్జుల వేణగోపాల్‌రెడ్డి, నాయకులు కన్నం అంజయ్య. రాంబాబు. రాంగోపాల్‌రెడ్డి , మేడవేని శ్రీనివాస్. సందినేని లక్ష్మణ్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు కృష్ణవేణి వికాస్ విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ రవికుమార్

కోల్‌సిటీటౌన్, సెప్టెంబరు 12: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈనెల 21వ తేది నుంచి జరుగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గోదావరిఖని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు రేపాల వంశీకృష్ణ, సిద్దు, కౌశిక్‌లు ఎంపికయ్యారు. ఇటీవల గోదావరిఖనిలోని పీజీ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. గురువారం కళాశాల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవి కుమార్ ఎంపికయిన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపల్ తిరుపతిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

కోల్‌సిటీటౌన్, సెప్టెంబరు 12: తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్ మాట్లాడుతూ హెచ్ఐవీ ఎయిడ్స్ ఏవిధంగా వ్యాప్తి చెందుతుందో దాని నివారణ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాజేందర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి.శంకర్, వైఆర్‌జీ కేర్ కోఆర్డినేటర్ మధుసూధన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ధర్మారం, సెప్టెంబరు 12: విద్యార్థులు కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరమాండల్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ జీవి సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ధర్మారం హైస్కూల్‌లో కంపనీ తరపున ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను బహుకరించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదివితేనే వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు. కోరమాండల్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ పాఠశాలలను ఎంపిక చేసి తాగు నీటి వసతికి ఆర్‌వో ప్లాంట్‌లను అందించి స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎంఈవో ఛాయాదేవి, సీనియర్ అగ్రానామిస్ట్ వినోద్, జిల్లా మార్కెటింగ్ అధికారి రాహుల్,వృద్ధి డీలర్స్ కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల బకాయిలు చెల్లించాలి

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 12: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీపీవోకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయితీలలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52 వేల మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు చేయాలని, కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఖాజా, ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, నాయకులు శ్రీనివాస్, రాజయ్య, లక్ష్మణ్ గ్రామ పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ఆందోళన



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 12: ప్రధాని నరేంద్రమోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం కమాన్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టి రోడ్డుపై బైఠాయించారు. రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించిన శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆందోళనలో నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు ఈర్ల శంకర్ ఎర్రోళ్ల శ్రీకాంత్ కోదాటి రమణారావు, వేల్పుల రాజన్న, కారంగుల శ్రీనివాస్ గుడ్ల సతీష్‌వేలుంల రమేష్ శ్రీధర్, కుక్క వంశీక్రిష్ణ, గాదాసి సతీష్, పెర్క సాగర్, ఉమేష్, పూదరి హరీష్, చిటవేన సదయ్య, సంతోష్, కుక్క అంజి పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం

ముత్తారం, సెప్టెంబరు 12: మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోడ్ల బాలాజి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారి అమరేందర్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సిబ్బందితో గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమేష్ రమాదేవి శ్రీనివాస్ దీప్తి సునీత రజిత శశికళ జ్యోతి ఉన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు భద్రత కరువు'

సుల్తానాబాద్, సెప్టెంబరు 12 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు భద్రత కరువైందని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష విమర్శించారు. సుల్తానాబాద్ మండలం శాస్త్రినగర్‌లో గల గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థి పాముకాటుకు గురికావడంతో దాసరి ఉష గురువారం గురుకుల పాఠశాలను సందర్శించారు. అనంతరం ఉష మాట్లాడుతూ విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవన్నారు. వర్షం వచ్చినప్పుడు క్లాస్‌రూమ్‌లోకి వచ్చే వరద నీరును సైతం విద్యార్థులే క్లీన్ చేసుకోవడం జరిగిందన్నారు. గురుకులం చుట్టూ పొలాలు ఉండడం వల్ల ప్రమాదకర కీటకాలు పాములు, తేలు, జెర్రీలు తదితర విషపురుగులు పాఠశాలలోకి వస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్టు దాసరి ఉష పేర్కొన్నారు. విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పిస్తూ వారి ఆరోగ్యానికి హానికరం కలగాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నకల్వల మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్, నాయకులు బొల్లం భూమేష్, తోట వెంకటేష్ పటేల్, గుర్రం వంశీ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



అప్రెంటీస్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబరు 12: ఐటీఐ శిక్షణ పూర్తిచేసుకున్న యువతకు సింగరేణిలో అప్రెంటిషిప్ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆర్జీ-2 జీఎం సూర్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి వివిధ ట్రేడ్‌లలో ఐటీఐ(ఎన్‌సీవీటీ) అభ్యర్థులకు మినిస్టరీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ హైద్రాబాద్ వారి ఆదేశాల మేరకు నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీం(యన్.ఏ.పీ.ఎస్) వెబ్ పోర్టల్‌లో ముందుగా అభ్యర్థులు తమ వివరాలను పొందుపరచాలని సూచించారు. అప్రెంటిషిప్ శిక్షణ పొందేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ప్రభుత్వ వెబ్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్న తర్వాత సింగరేణి కంపె నీ వెబ్ పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని జీఎం పేర్కొన్నారు. లేకపోతే దరఖాస్తులు తిరస్కరించబడతాయని తెలిపారు. సెప్టెంబరు 7వ తేదీ నుంచి 23వ తేదీ వరకు సింగరేణి వెబ్ పోర్టల్ తెరవబడుతుందని, అభ్యర్థులు 9వ తేదీ నుంచి ఈనెల 24 వరకు స్థానిక ఎంవీటీసీ శిక్షణా కేంద్రాల్లో సంబంధిత దరఖాస్తు చేసిన ప్రతులను అందజేయాలని జీఎం సూర్యనారాయణ సూచించారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ప్రభావిత గ్రామాల యువత ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీఎం ప్రకటనలో తెలిపారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఆర్‌జీ-1 జీఎం

గోదావరిఖని, సెప్టెంబరు 12: రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గురువారం ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమార్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో మంత్రిని సన్మానించారు.

సీఎంపీఎఫ్ కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపించాలి

గోదావరిఖని, సెప్టెంబరు 12: సీఎంపీఎఫ్‌లో జరిగిన కుంభకోణంపై సీబీఐ ద్వారా విచారణ జరిపించి బాధ్యులైన వారిని శిక్షించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆర్‌జీ-1 జీడీకే ఓసీపీ-5పై గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సీఎంపీఎఫ్‌లో జరిగిన వెయ్యి కోట్ల కుంభకోణాన్ని సీబీఐ ద్వారా విచారణ జరిపించి బాధ్యులైన వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి, సంబంధిత సొమ్మును సీఎంపీఎఫ్ ట్రస్ట్‌లో జమ చేయాలి, సీఎంపీఎఫ్ ఆన్‌లైన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు నిర్మించి, అధునాతనమైన పరికరాలను ఏర్పాటు చేసి నిపుణులైన వైద్యులను నియమించి, బ్రాండెడ్ కంపెనీ మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలపై 40శాతం వాటా చెల్లించాలన్నారు. అనంతరం ప్రాజెక్టు ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు. ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు వై సారంగపాణి, పల్లె శ్రీనివాస్, మాదాసి రవీందర్, ఆకుల హరిణ్, మేడ రామ్మూర్తి, పోరండ్ల వెంకటేశం, పుప్పాల నాగేంద్రప్రసాద్, గోస్కుల రవీందర్, మునుకుల భాస్కర్ రెడ్డి, ఆకుల వీరేశం, మడిపెద్ది నరసింహులు, సల్వాజ్ మనోహర్‌రావు, మహత్మ లింగయ్య పాల్గొన్నారు.



ప్రాజెక్టు ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యాదగిరి సత్తయ్య

సులభ్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబరు 12: సింగరేణి సులభ్ కార్మికులకు ప్రతినెల 7న వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు అశోక్ గురువారం ఆర్జీ-2 యాజమాన్యానికి వినతిపత్రాన్ని అందజేశారు. సులబ్ కార్మికులతో కలసి డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్‌ను కలిసి సమస్యను వివరించారు. సింగరేణి సర్క్యులర్ ప్రకారం ప్రతి నెల 7న వేతనాలు చెల్లించాల్సి ఉన్నదని, కానీ 20, 25 తేదీల మధ్య వేతనాలు చెల్లిస్తున్నట్టు తెలిపారు. యాజమాన్యం సక్రమంగా బిల్లులు చెల్లించని కారణంగా వేతనాలు ఆలస్యం అవుతున్నట్టు కాంట్రాక్టర్ దాటవేస్తున్నాడని పేర్కొన్నారు. సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లలిత, వెంకటమ్మ, బుచ్చమ్మ, రమేష్, మల్లేష్, సరోజన ఉన్నారు.

నియామక ఉత్తర్వులు అందజేత

రామగిరి, సెప్టెంబరు 12: సింగరేణి సంస్థ ఏపిఏ డివిజన్ పరిధీలోని ఎంవిటిసి కార్యాలయంలో 48 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న డిపెండెంట్‌లకు గురువారం ఏపిఏ జీఎం తన చాంబర్‌లో ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి నాగేశ్వర్‌రావు, అధికారులు సత్యానారాయణ, రఘురాం, మల్లన్న, క్రాంతికిరణ్ తదితరులు పాల్గోన్నారు.